సీఎంని కలిసిన వీఎంఆర్డీఏ ఎంసీ తేజ్ భరత్

విశాలాంధ్ర - విశాఖ : ఇటీవలే వీఎం ఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్.తేజ్ భరత్ శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని సీఐఐ పెట్టుబడుల సదస్సులో మర్యాద పూర్వకముగా కలిశారు. ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రా విశ్వ విద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రిని కలిశారు.

ఏఐ విప్లవానికి నాయకత్వం వహిద్దాం...

మంత్రి నారా లోకేష్...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ విప్లవం మనల్ని నడిపించకూడదని, మనమే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ విప్లవానికి నాయకత్వం వహిద్దామని రాష్ట్ర ఐటీ ఎలక్ట్రానిక్స్ %ఒ% కమ్యూనికేషన్ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు 2025 రెండవరోజు ఉదయం "ఏఐ , ఉద్యోగాల భవిష్యత్తు అంతరాయాలను అవకాశంగా మార్చడం" అంశంపై మంత్రి నారా లోకేష్ కీలకోపన్యాసం చేశారు. ఏఐ విప్లవంలో భాగస్వాములమయ్యేందుకు మూడు విధాలుగా సన్నద్ధమవుదామన్నారు. రిస్కిల్లింగ్, రీ డిఫైనింగ్, ఈ ఇమేజినింగ్ అని 3 ఆర్ ఫార్ములాను ప్రతిపాదించారు. రీ స్కిల్లింగ్ లో భాగంగా ఏఐ సాంకేతికతలో ప్రస్తుతం అన్ని రంగాల్లో ఉన్న నిపుణుల నైపుణ్యాలను మెరుగు పరచాలన్నారు. అందులో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నైపుణ్యం అనే ప్లాట్ ఫార్మ్ ను తయారు చేసిందన్నారు. రీ డిఫైనింగ్ లో భాగంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మానవ మేధస్సు సహకారంతో ఉత్పత్తి రంగంలో మార్పులు తీసుకురావాలన్నారు. రీ ఇమేజినింగ్ లో అసమానతలను సాంప్రదాయ కోణంలో కాకుండా ఏఐ కోణంలోంచి చూడాలన్నారు. మనుషుల అసమానతలకు ఏఐ కారణం కాకూడదని, అసమానతలు తొలగించే ఒక వారధి కావాలన్నారు. ఏఐ సాంకేతికత కారణంగా రానున్న రోజుల్లో ఉద్యోగాల కోత వంటి భయాలు అవసరం లేదని, ఏఐ కారణంగా ఉత్పన్నమవుతున్న ప్రశ్నలు, భయాలకు వచ్చే ఐదేళ్లలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఒక సమాధానంగా నిలుస్తుందని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా "ఏఐ: ఈజ్ ఇండియా రెడీ ఫర్ ఏజెంటిక్ ఏఐ? అనే నివేదికను ఆవిష్కరించారు. అనంతరం రానున్న ఐదేళ్లలో 30,000 మంది యువతకు నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్, సీఐఐ ల భాగస్వామ్యంతో విజయవాడలో మోడల్ కెరీర్ సెంటర్ ఏర్పాటుపై ఎంవోయూకు అంగీకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, నీతి ఆయోగ్, చీఫ్ ఆర్కిటెక్ట్ దెబ్జాని ఘోష్, పోర్చులన్స్ ఇన్స్టిట్యూట్ ప్రెసిడెంట్, ప్రొఫెసర్ సౌమిత్ర దత్తా, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జుర్గెన్స్, ఎర్నెస్ట్ యంగ్ గ్లోబల్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ జో డెపా, లీడ్ క్రియా విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షరోన్ బుటేయు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్ ముమ్మన

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 95వ వార్డు పురుషోత్తపురం నియర్ బాలాజీనగర్‌లో జీవీఎంసీ నిధులు రూపాయలు 39.40 లక్షలతో జరుగుతున్న తారురోడ్డు పనులను శనివారం పెందుర్తి బీజేపీ నాయకులు, స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు పరిశీలించారు. జీవీఎంసీ అధికారులు, కూటమి నాయకులతో కలిసి పనులు పరిశీలించిన కార్పొరేటర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. కార్యక్రమంలో ఏతి శాంతి కుమారి, వర్క్ ఇన్స్పెక్టర్ రాజా, మాజీ సర్పంచ్ పిల్లల అప్పల నాయుడు, టిడిపి 94వ వార్డు అధ్యక్షులు బీర అప్పల రాజు, కూటమి నాయకులు వినిశెట్టి జగన్నాథం, ఎమ్.సూర్యనారాయణ, కొణ్ణార్ర శ్రీనాథ్, బొబ్బర రాజు, దొరబాబు, వై.అప్పలరాజు, పిల్లల శ్రీను, పిల్లల రాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సామాజిక వర్గాల సమస్యలపై మంత్రికి వినతి

విశాలాంధ్ర - కొమ్మాది : విశాఖ నగరంలో జరుగుతున్న ప్రతిష్టాత్మక భాగస్వామ్య సదస్సు వేదికగా, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి దుర్గారావు, ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ మంత్రివర్యులు శ్రీమతి ఎస్.సవిత ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను, ముఖ్యంగా కళింగ సామాజిక వర్గం యొక్క ఇబ్బందులను కూలంకషంగా వివరిస్తూ... డైరెక్టర్ మామిడి దుర్గారావు ఒక సమగ్ర మెమోరాండం మంత్రి శ్రీమతి సవితకు అందజేశారు. కళింగ సామాజిక వర్గాభివృద్ధి, సంక్షేమం కోసం చేపట్టవలసిన చర్యలు,పెండింగ్‌లో ఉన్న సమస్యల సత్వర పరిష్కారం తదితర అంశాలను మెమోరాండంలో ప్రముఖంగా ప్రస్తావించారు. కార్పొరేషన్ డైరెక్టర్ దుర్గారావు విజ్ఞప్తిని, మెమోరాండంను పరిశీలించిన రాష్ట్ర మంత్రి ఎస్.సవిత సానుకూలంగా స్పందించారు. బీసీ, కళింగ సామాజిక వర్గాల సమస్యలను వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారి దృష్టిలో ఉంచుతానని, ఉన్నతాధికారులతో చర్చించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె ఈసందర్భంగా హామీ ఇచ్చారు. ఈ భేటీలో పలువురు కళింగ సామాజిక వర్గ ప్రముఖులు పాల్గొన్నారు.

గంటాను కలిసిన ఏపీ నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గాడు సన్యాసినాయుడు

విశాలాంధ్ర - భీమిలి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు భీమునిపట్నం టీడీపీ సీనియర్ నాయకులు గాడు సన్యాసినాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా భీమునిపట్నం నియోజకవర్గం శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావుని మర్యాద పూర్వకముగా కలిశారు. సందర్భంగా గాడు సన్యాసినాయుడు మాట్లాడుతూ అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన టీడీపీలో నేను ఉండడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను నా 40 సంవత్సరాల నా రాజకీయ జీవితంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు గౌరవంగా నామినేటెడ్ పదవి ప్రకటించినందుకు చాలా ఆనందం వ్యక్తం చేస్తూ భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుకి టీడీపీ నా జీవితం అంతా రుణపడి ఉంటానని ప్రత్యేకమైన ధన్యవాదములు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇంతటి బాధ్యతను స్వీకరించడానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం సంక్షేమ సంఘం అధ్యక్షులు గాడు అప్పలనాయుడుకి నా యొక్క ప్రత్యేకమైన ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మూడో వార్డ్ తెలుగుదేశం పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు నా యొక్క ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

మధురవాడ శ్రీ లక్ష్మి కియా ఓనర్షిప్ క్యాంపెయిన్ ప్రారంభం

విశాలాంధ్ర - పీఎంపాలెం : మధురవాడ సమీపంలో శ్రీలక్ష్మి కియా నందు నిర్వహించిన ప్రత్యేక ఓనర్షిప్ క్యాంపెయిన్‌ను పిఎం పాలెం 6వ వార్డు వైసిపి అధ్యక్షుడు పోతిన శ్రీనివాస్ శనివారం ఘనంగా ప్రారంభించారు. నవంబర్ 15 నుంచి 23 వరకు ఈ క్యాంపెయిన్ కొనసాగుతుంది. ఈ క్యాంపెయిన్‌లో సర్వీస్ చేయించుకునే కార్లకు ప్రత్యేక డిస్కౌంట్లు ఇవ్వబడును అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోవ వైసిపి సీనియర్ నాయకులు పోతిన యల్లాజి, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

పూర్ణ మార్కెట్ ప్రాంతంలో వీధి వ్యాపారుల వద్ద ఆశీల్లు అక్రమ వసూళ్లు ఆపి వేయాలి

వీధి విక్రయదారుల సంఘం నేత తెద్దు వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - వన్ టౌన్ : వీధివిక్రయదారుల ఫెడరేషన్ (ఏఐటియుసి) సూర్య భాగ్ జోన్ జోన్ సమితి సమితి ఆర్గనైజర్, స్థానిక కమిటీ అధ్యక్షులు ఇల్లపు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి గుడి ఎదురుగా పూర్ణ మార్కెట్ రోడ్డు ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ నిర్వాహణకి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెద్దు వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరించి వీధివిక్రయదారులు ను ఉద్దేశించి మాట్లాడుతూ ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ నిర్వాహణకి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వీధి విక్రయదారుల చట్ట ప్రకారంగా ఆమోదించ బడిన జోన్ స్థాయిలో ఉన్న టౌన్ వెండింగ్ కమిటీలో 60 శాతం ఉన్న అధికార పూర్వకమైన సభ్యులే అధికారులే పోలీస్, మున్సిపాలిటీ అధికారి యంత్రాంగం వీధి విక్రయదారుల చట్టాలను కాల రాస్తున్నారని మండిపడ్డారు. వీధివిక్రయదారులని కాలెస్తున్నారని, ప్రైవేటు వ్యక్తులతో ఆశీలు రుబాబు చేయడం, వీధి విక్రయదారుల చట్టంలో పేర్కొన్న ఏ ఒక్క విషయాన్ని జోనల్ కమిషనర్ దగ్గర నుండి కింద స్థాయి అధికారులు, పోలీస్ అధికారులు చట్టం విలువ తెలియకపోవడం దౌర్భాగ్యం అని మండిపడ్డారు. అక్రమ ఆశీలు వసూళ్లు రద్దు చేయాలని, టౌన్ వెండింగ్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న వీధి విక్రయదారులకు వ్యాపార నష్టం ఆర్థిక నష్టం జీవన ఉపాధి నష్టం కూడా అధికారుల వల్లే ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీధి విక్రయ దారుల యూనియన్ నాయకులు జిల్లా కోశాధికారి భీంపల్లి రాము స్థానిక నాయకులు జీ సోమేశ్వరరావు సంజీవ్ విశ్వేశ్వర వానపల్లి దుర్గ చుక్క కనకమాలక్ష్మి లీల దేవుడమ్మ దొడ్డ గోవింద పాల్గొన్నారు.

అవంతి కళాశాల గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర - తగరపువలస : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా తగరపు వలస అవంతి ఇంజనీరింగ్ కళాశాల గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. పుస్తకాలు జ్ఞానాన్ని వెలిగించే దీపాలు వంటివని, పుస్తకం చదివితేనే నిజమైన అనుభూతి కలుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.మురళీకృష్ణ విద్యార్థులకు తెలియజేశారు. పుస్తక పఠనంతో నైపుణ్యాలు మెరుగుపడుతాయన్నారు. పుస్తక పఠనం ద్వారా చదువుతున్న జ్ఞానం కలుగుతుందని విద్యార్థులకు డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ వివరించారు గ్రంథాలయాలు అధునిక దేవాలయాలు అని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో గ్రంథాలయాల ఉపయోగాల గురించి పుస్తక ప్రదర్శన నలు వలన పుస్తక పఠనాన్ని ప్రోత్సహించినట్లు అవుతుందని గ్రంథపాలకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఆరో వార్డులో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర - కొమ్మాది : జీవీఎంసీ ఆరో వార్డు పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు టిడిపి ఆరో వార్డు అధ్యక్షుడు గేదే గురునాథ్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. పీఎం పాలెం సమీపంలో ఉన్న పాత వంబాయితీ కార్యాలయంలో శనివారం నాడు 34 మంది పారిశుధ్య కార్మికులకు స్వానిక పట్టణ సంస్థల ద్వారా వచ్చిన దుస్తులను వార్డు అధ్యక్షుడు గురునాథ్ చేతుల మీదుగా పంపిణీ చేయబడ్డాయి. ఈ సందర్భంగా మహిళలకు మూడు చీర,జాకెట్లు,రెండు దుప్పట్లు అదేవిధంగా పురుషులకు మూడు జతల యూనిఫామ్, టవల్స్ దుప్పట్లు పంపిణీ చేశారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన టిడిపి ఆరో వార్డు అధ్యక్షుడు గేదే గురునాథ్ చేతుల మీదుగా కానుకలు స్వీకరించిన పారిశుధ్య కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి శ్రీనివాస్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు, ఆరో వార్డు జనసేన అధ్యక్షులు సంతోష్ నాయుడు, ఆరో వ వార్డు సొసైటీ డైరెక్టర్ సాయికుమార్, ఆరో వార్డు బిసి సెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ, పోలిశెట్టి నాగేశ్వరరావు యూనిట్ ఇంచార్జి కుప్పాల రామకృష్ణ యూనిట్ ఇంచార్జ్ ఉమా శంకర్ కొల్లి బాబ్జి యువత అధ్యక్షులు నక్కరాజు అప్పలరెడ్డి, షేక్ సుభాని కూటమి నాయకులు కార్యకర్తలు, సచివాలయ సెక్రటరీస్, సూపర్వైజర్ ఎం.అప్పలరెడ్డి, శ్రీనివాస్, సత్యవతి బాలకృష్ణ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్య సాయి శత జయంతి సందర్భంగా ఉచిత వైద్యపరీక్షలు

విశాలాంధ్ర - పద్మనాభం : శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి శత జయంతి వేడుకల సందర్భంగా పొండ్రంగి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పద్మనాభం మండలం 2వ టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ కె రామారావు తెలియజేశారు...ఆయన మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జన్మదిన సందర్భంగా మన గ్రామంలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. సత్య సాయి ఆశీస్సులతో మన గ్రామ ప్రజలు అందరూ ఈ చక్కటి అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ వినియోగించు మారని తెలియజేశారు. సుమారు 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 23 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని శిబిరంలోని వైద్యులు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో, వివిఎస్ అధ్యక్షులు బర్ల్లా శ్రీనివాసరావు, ఎంపీటీసీ పిన్నింటి నారాయణమ్మ, మండల టిడిపి సెక్రటరీ మహంతి అప్పల రమణ, తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు కోసర అప్పలనాయుడు, బొప్పిలి సంతోష్, పోలిశెట్టి శ్రీను, తదితర నాయకులు పాల్గొన్నారు.

విశాఖపట్నం పోర్ట్ ను సందర్శించిన నేపాల్ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం, రష్యా వ్యాపార బృందం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నేపాల్ నుండి వచ్చిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం మరియు రష్యా నుండి విచ్చేసిన వ్యాపార బృందం శనివారం విశాఖ పట్నం పోర్టును సందర్శించారు. నేపాల్ ప్రతినిధి బృందానికి నేపాల్ పరిశ్రమ, వాణిజ్యం, సరఫరాల మంత్రి, అనిల్ కుమార్ సిన్హా నాయకత్వం వహించారు. ఆయనతో పాటు బిపిన్ ఆచార్య, జాయింట్ సెక్రెటరీ, పరిశ్రమ, వాణిజ్యం, సరఫరాల మంత్రిత్వ శాఖ, తరకరాజ్ భట్ట, అండర్ సెక్రెటరీ, పరిశ్రమ, వాణిజ్యం, సరఫరాల మంత్రిత్వ శాఖ కూడా ఉన్నారు. ఇక రష్యా నుండి వచ్చిన 11 మంది సభ్యుల వ్యాపార ప్రతినిధి బృందం కూడా శనివారమే పోర్టును సందర్శించారు.విశాఖపట్నం పోర్ట్ అథారిటీ అధికారులు నేపాల్ ప్రతినిధి బృందానికి మరియు రష్యా వ్యాపార బృందానికి ఆత్మీయ స్వాగతం పలికారు.పోర్ట్ సందర్శన సందర్భంగా ప్రతినిధి బృందాలకు పోర్టులో అందుబాటులో ఉన్న ఆధునిక మౌలిక సదుపాయాలు, సరుకు రవాణా సామర్థ్యం, ఆధునీకరణ యాంత్రీ కరణ చర్యలు, కవర్డ్ స్టోరేజ్ సౌకర్యాలు, సోలార్ పవర్, పారిశ్రామిక అవసరాల కోసం వినియోగించే ఎస్‌టిపి ద్వారా నీటి రీసైక్లింగ్ విధానాల గురించి వివరించారు. విశాఖపట్నం పోర్ట్ ద్వారా దిగుమతి ఎగుమతి కార్యకలాపాలను, వ్యాపార అభివృద్ధికి అందుబాటులో ఉన్న పెట్టుబడి అవకాశాలు, పరస్పర సహకార మార్గాలపై ఇరు వర్గాలు చర్చలు జరిపారు.

మదర్ థెరిసా గా అలరించిన సాన్విక

విశాలాంధ్ర - పెందుర్తి : నగరంలోని మద్దిలపాలెం న్యూ జనరేషన్ స్కూల్లో జరిగిన చిల్డ్రన్స్ డే వేడుకల్లో చిన్నారి కిలపర్తి సాన్విక అద్భుత ప్రతిభ కనబరిచింది. పిట్టకొంచెం కూత ఘనం అన్నట్లుగా యుకేజీ చదువుతున్న సాన్విక మథర్ థెరిసా వేషధారణలో పలికిన పలుకులు సభికులను మంత్రముగ్ధులను చేసాయి. ముద్దుముద్దు మాటలతో మదర్ థెరిసా జీవిత చరిత్రను కళ్లకుగట్టినట్లుగా వివరించింది. ఆమె ప్రతిభను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సహచర విద్యార్థులు ఎంతగానో ప్రశంసించారు.

ఎల్జీ కెమ్ చీఫ్ సస్టైనబిలిటీ స్ట్రాటజీ ఆఫీసర్ యున్జోకోతో సీఎం చంద్రబాబు భేటీ

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం : రాష్ట్రంలోని కాకినాడ, మూలపేటల్లో నాఫ్తా క్రాకర్ కాంప్లెక్స్, పాలిమర్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ నెలకొల్పేందుకు ముందుకు రావాలని ఎల్జీ కెమ్ సంస్థకు సీఎం ప్రతిపాదన చేశారు. జేవీసీలద్వారా కలిసి ఎల్జీ కెమ్ ఏర్పాటు చేయదలిచిన కాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్‌కు పూర్తి సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.ఏపీ సర్క్యులర్ ఎకానమీ పాలసీలో భాగంగా ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు వీలుందని సీఎం సూచించారు. డేటా సెంటర్, ఏఐ, క్వాంటమ్ ఇలా అన్ని రంగాల్లో ఏపీ ముందుకెళ్తోందని సీఎం చంద్రబాబు చెప్పారు. అబుదాబి తరహాలో రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, ఇందులో భాగస్వాములు కావాలని యున్జోకోను సీఎం కోరారు.

పోటీ పరీక్షలకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరం

విశాలాంధ్ర - మల్కాపురం : పోటీ పరీక్షలకు గ్రంథ లయాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, అందువల్ల ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని, పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులై, ఉద్యోగులు కావాలని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పోటీ పరీక్షలు గ్రంథాలయాలు ఉపయోగపడుతున్న తీరుతెన్నులపై ఆమె కీలక ఉపన్యాసం చేస్తూ గ్రంథాలయాలలో అనేక పుస్తకాలు ఉండడం వల్ల రిఫరెన్స్ సులభమై సమాచారం సమగ్రంగా లభిస్తుందని, పుస్తకాలు కొనుక్కోలేని వారికి గ్రంథాలయాలు వరంగా మారతాయి అని అన్నారు. గ్రంథాలయంలో చదువుకోవడానికి అనువైన ప్రశాంతతతో కూడిన వాతావరణం ఉంటుందని, ఇతరులతో అనేక విషయాలను చర్చించడం ద్వారా అభివృద్ధిమాలను కలిగి ఉండొచ్చని ఆమె అన్నారు. ఎక్కువగా ఫోను స్క్రీన్ పై చదవడం వల్ల కళ్ళకు అసౌకర్యం ఏర్పడుతుందని, ఆ సమస్యను గ్రంథాలయాలు అధిగమిస్తాయి అని అన్నారు. ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని తెలుసుకుని, పాత పోటీ పరీక్షల పేపర్లకు జవాబులు రాయడం ద్వారా పోటీ పరీక్షల్లో సులభంగా విజయం సాధించగలమని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన గ్రంథాలయాధికారి వి.జయకుమార్ మాట్లాడుతూ గ్రంథాలయాలు ప్రజా విశ్వ విద్యాలయాలని అన్నారు. అంతకుముందు భాగ్యలక్ష్మి చేతులమీదుగా పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థులు, పాఠకులు పుస్తక ప్రదర్శనను ఆసక్తితో తిలకించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనంలో పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో స్థానిక అధ్యాపకులు మహేష్, సత్యనారాయణ, రాము మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి ఉపయుక్తంగా అంబేద్కర్ చైర్‌లు పని చేయాలి

- పరిశోధనల నాణ్యతతో రాజీ పడవద్దు - అంబేద్కర్ ఫౌండేషన్ మెంబర్ సెక్రటరీ అప్పారావు

విశాలాంధ్ర - విశాఖపట్నం : సమాజ ఉపయుక్తంగా దేశవ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ చైర్‌లు పని చేయాలని అంబేద్కర్ ఫౌండేషన్ మెంబర్ సెక్రటరీ వి.అప్పారావు అన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ చైర్ ను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఆంధ్ర విశ్వ విద్యాలయంలో నిర్వహిస్తున్న మొట్టమొదటి జాతీయ సదస్సులో ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. అంబేద్కర్ ఫౌండేషన్ సహకారంతో ఏయూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్, బిఐఎం-విలోని అంబేద్కర్ చైర్ సౌజన్యంతో "డాక్టర్ అంబేద్కర్ మరియు భారత రాజ్యాంగం: న్యాయం, సమానత్వం మరియు సమగ్ర అభివృద్ధి" అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మెంబర్ సెక్రెటరీ మాట్లాడుతూ ప్రత్యక్షంగా సమాజంలో అనుబంధం కలిగి ఉండటం, సమాజ హితంగా పరిశోధనలు నిర్వహించడం ఎంతో అవసరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. అట్టడుగు వర్గాలకు సంక్షేమం చేయడం, వారి సాధికారతకు ఇవి పనిచేస్తున్నాయన్నారు. ఇటువంటి అంశాలను వెలుగుపై అంబేద్కర్ చైర్‌లు దృష్టిసారించి, సమాజంలో అణగారిన వర్గాల ప్రగతికి దోహదపడే దిశగా పనిచేయాలన్నారు. అంబేద్కర్ ఫౌండేషన్ నూతన నియామకాలపై అవగాహన కల్పించారు. యూనివర్శిటీలు సకాలంలో అందించాలని కోరారు. అదే విధంగా ఏఐ సాంకేతికత వినియోగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా సోషల్ సైన్సెస్ రంగంలో పనిచేసే వారు ఏఐ టూల్స్‌ను వినియోగించడం ఎంతో అవసరమన్నారు. వీటిపై త్వరలో ఒక ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమాన్ని రూపకల్పన చేయాలని ఏయూ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఎం.జేమ్స్ స్టీఫెన్‌ను కోరారు.ప్రతీ సంవత్సరం ఇటువంటి సదస్సును నిర్వహించాలని, పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పరిశోధనల్లో నాణ్యతను పరిశీలిస్తామన్నారు. నిరంతరం తమ ప్రమాణాలను పెంపొందించుకునే దిశగా అంబేద్కర్ చైర్‌లు కృషి చేయాలన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం నిర్వహణలో రెండు రోజుల సదస్సును నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌ను అభినందించారు. కార్యక్రమంలో అంబేద్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ మనోజ్ తివారీ, విడిఎం- ఇండియా అన్ ద మూవ్(ఎన్‌జీఓ) చైర్మన్ అజిత్ కుమార్ ఆచార్య తదితరులు పాల్గొన్నారు. అతిథులను సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు. సదస్సులో భాగంగా పరిశోధన పత్రాలను సమర్పించిన వారికి సర్టిఫికేట్‌లు ప్రధానం చేశారు.

గంభీరం ఆర్టీవో కార్యాలయంను సందర్శించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

- ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ తనిఖీలు

- కాలుష్య రహిత రాష్ట్రమే మన లక్ష్యం

విశాలాంధ్ర - ఆనందపురం : వాహన ప్రమాద రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.విశాఖ జిల్లా ఆనందపురం మండలం గంభీరం లో వాహన సామర్థ్య పరీక్ష కేంద్రం నిర్మాణ పనులను శనివారం మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ప్రాంతీయ సంయుక్త రవాణా కమిషనర్ వెంకటేశ్వరరావు తో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనుల ప్రగతిపై అధికారులతో చర్చించారు. అనంతరం ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ (మానవ రహిత మానవ ప్రమేయం లేకుండా కెమెరాల ఆధార సెన్సార్ల సహాయంతో వాహనదారుడు డ్రైవింగ్ పరీక్షించే ఆధునిక మార్గం) ను మంత్రి పరిశీలించారు. డ్రైవింగ్ నైపుణ్యాలను పరీక్షించుకునేందుకు వచ్చిన వాహనదారులతో కాసేపు మంత్రి ముచ్చటించారు. సెన్సార్లు, కెమెరాల పనితీరు ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా వాహన సామర్థ్య పరీక్ష కేంద్రాలు నిర్మాణం చేపట్టామన్నారు 16 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. గంభీరం వాహన సామర్థ్య పరీక్ష కేంద్రం ఇప్పటికే 3.5 కోట్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు అత్యాధునిక సౌకర్యాలు పరిజ్ఞానంతో నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే సగం జిల్లాలలో పనులు ప్రారంభించామన్నారు. పలు విద్యాసంస్థల కార్యాలయంలో వాహన ప్రమాదాల నివారణపై నిరంతరంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అత్యధికంగా 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సుల ప్రమాదాల బారిన పడుతున్నారు. మానవ తప్పిదం, కాలం చెల్లిన వాహనాలతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. కాలం చెల్లిన వాహనాలపై తరచూ సంబంధిత అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టి జరిమానాలన్ని ఇస్తున్నారన్నారు. రవాణా శాఖ రూపొందించిన నిబంధనలను అనుసరించి ప్రమాదాల బారిన పడకుండా వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని మంత్రి సూచించారు. లైసెన్స్ టెస్టులకు వచ్చే వారిని అడిగి పరిశీలన తెలుసుకున్నారు. అధికారులతో స్వప్న ఆంధ్ర లో భాగంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ డిటిసి ఆర్టిఓ శ్రీనివాస్, ఇంచార్జ్ ఆర్టీవో రామ్ కుమార్, సీనియర్ ఇన్స్పెక్టర్ బి వేణుగోపాలరావు, బుద్ధిరాజు, బాలాజీరావు, ప్రకాష్ అసిస్టెంట్ మోటార్స్ ఎం. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఏయూ అతిథి అధ్యాపకులు

విశాలాంధ్ర - విశాఖపట్నం : నగరంలో జరుగుతున్న సదస్సులో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర విద్యాశాఖ ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆంధ్ర విశ్వవిద్యాలయం అతిథి అధ్యాపకులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా అతిథి అధ్యాపకులకు మంత్లీ శాలరీ ఇవ్వవలసిందిగా మంత్రిని కోరారు. రాష్ట్రంలోని ఇతర యూనివర్సిటీలలో అతిథి ఆధ్యాపకులకు మంత్లీ శాలరీ ఇస్తున్నందున ఆంధ్ర యూని వర్సిటీలో కూడా వాటిని అమలు చేయాలని కోరటం జరిగింది. అతిథి అధ్యాపకులు రోజువారి వేతనానికి పనిచేస్తూ ఉన్నారు అని అదే రకంగా ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొంటూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దటంలో ముందంజలో ఉన్నారు. అని మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లారు. ఆధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎం సురేష్ మీనన్, డాక్టర్ ప్రసాద్ తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

మార్గశిర మాస ఉత్సవాలకు దేవదాయ శాఖ మంత్రికి ఆహ్వానం

విశాలాంధ్ర - వన్‌టౌన్ : విశాఖపట్నంలోని బురుజుపేటలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మహెూత్సవం ఏర్పాట్లపై రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారిని ఆలయ ఉప కమిషనర్ శోభారాణి నేడు అమరావతిలో కలిసి ఆహ్వానం పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా ఈఓ శోభారాణి మాట్లాడుతూ బురుజుపేటలో లక్షలాదిగా విచ్చేసే భక్తులను దృష్టిలో పెట్టుకొని వసతి, రక్షణ, పారిశుధ్యం, క్యూ లైన్లు, పార్కింగ్, దర్శనం ఏర్పాట్లు, తాగునీరు, వైద్య సౌకర్యాలు తదితర అంశాల్లో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి కి వివరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ పలు చర్యలు చేపట్టామని తెలిపారు. అలాగే శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి చరిత్రాత్మక వైభవం, భక్తుల అపార విశ్వాసం వల్ల ప్రతి సంవత్సరం మార్గశిర మహెూత్సవాలు విశేషంగా నిర్వహిస్తున్నామని ఈ ఓ తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ దేవాదాయ శాఖ తరఫున అవసరమైన అన్ని విధాల సహాయ సాకారం అందిస్తామని తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ముందుగానే అంచనా వేసి కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు.మహెూత్సవాలు మరింత ఘనంగా సాగాలని ఆకాంక్షించారు.

ఆన్ లైన్ లావాదేవీల పట్ల జాగ్రత్త వహించాలి

విశాలాంధ్ర - విశాఖపట్నం : భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా మారుతోంది. యూపీఐ, కార్డ్ పేమెంట్ల నుండి ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు, రిటైల్ ఔట్‌లెట్ల విస్తృత వినియోగం వరకు వినియోగదారులు చేసే లావాదేవీలు కూడా భారీ మార్పు దిశగా పయనిస్తున్నాయని, పెరుగుతున్న ఆన్లైన్ లావాదేవీలకు అనుగుణంగా మోసాలు కూడా గణనీయంగా పెరిగాయని నిరంతర అప్రమత్తత అవసరమని ఎస్బిఐ కార్డు ప్రతినిధులు వెల్లడించారు. అంతర్జాతీయ మోసాల అవగాహనా వారోత్సవం సందర్భంగా, భారతదేశంలో అతిపెద్ద క్రెడిట్ కార్డ్ సంస్థ అయిన ఎస్‌బీఐ కార్డ్, వినియోగదారులు అన్ని రకాల ఆర్థిక లావాదేవీలలో అప్రమత్తంగా ఉండాలని, అలాగే ధైర్యంగా, భద్రంగా షాపింగ్ చేయడానికి కొన్ని ముఖ్యమైన భద్రతా సూచనలను తప్పనిసరిగా అనుసరించాలని సూచిస్తుందన్నారు. గణాంకాల ప్రకారం సెప్టెంబర్ 2025లో మొత్తం క్రెడిట్ కార్డు వ్యయాలలో 66.4 శాతం వాటా ఈ-కామర్స్‌దే అని తేలిందన్నారు. యూపీఐ, క్రెడిట్ కార్డులు, డిజిటల్ వాలెట్లు వంటి డిజిటల్ చెల్లింపు పద్ధతుల వినియోగం పెరుగుతున్న తరుణంలో, వినియోగదారులు ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో అప్రమత్తంగా ఉండటం, అందుబాటులో ఉన్న ఆఫర్లు, డీల్స్‌ను తెలివిగా వినియోగించుకోవడం, అలాగే సురక్షితంగా, నిరంతరాయంగా చెల్లింపులు చేయడం ఎంతో కీలకం అని చెప్పారు. నమ్మకమైన ప్లాట్ఫారం ద్వారా కొనుగోలు చేయడం, స్క్రీన్ షేరింగ్ మోసాలకు దూరంగా ఉండడం, ఆఫర్లు డీల్స్ జాగ్రత్తగా గమనించడం, రివార్డు పాయింట్లు రీడీమ్ చేసేటప్పుడు, లావాదేవీల అలర్టు, షిప్పింగ్ సమయం, డివైస్ యాప్ సకాలంలో అప్డేట్ చేయడం, సమాచారాన్ని గోప్యంగా ఉంచడం, బలమైన పాస్వర్డ్ పెట్టడం తదితరు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆన్లైన్ మోసాల నుంచి బయటపడవచ్చు అని చెప్పారు.

ఘనంగా ప్రెసిడెన్షియల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విశాఖపట్నం : ప్రెసిడెన్షియల్ స్కూల్ ఈ రోజున తమ వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించినది. వార్షిక దినోత్సవ వేడుకను "ఒడిస్సీ 2025: ఎక్స్‌ప్లోరింగ్ న్యూ హారిజన్స్" పేరిట శనివారం సాయంత్రం పోర్ట్ కళావని స్టేడియంలో నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఐఎన్ఎస్ కళింగ కమాండింగ్ ఆఫీసర్ కమాండర్ అనిరుద్ధ రాయ్, గౌరవ అతిథిగా సెంచూరియన్ యూనివర్సిటీ ఛాన్సలర్ ఆచార్య జి.ఎస్.ఎన్. రాజు, ప్రత్యేక అతిథిగా హిందూస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ మాజీ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ హేమంత్ ఖత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్య తో పాటు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడల్లో భాగస్వామ్యం పెంచుకోవాలని ఎంచుకున్న రంగాలలో లక్ష్యాలు ఏర్పరచుకొని రాణించాలన్నారు. సభా అధ్యక్షత వహించిన పాఠశాల డైరెక్టర్, కార్యదర్శి డి.ఎస్. ఆనంద్ దంపతులు, గుర్వంష్ సింగ్ ఆనంద్, దివ్‌జ్యోత్ సింగ్ ఆనంద్ మాట్లాడుతూ నూతన అన్వేషనల దిశగా అభివృద్ధి పథంలో ప్రెసిడెన్షియల్ స్కూల్ ను ముందుకు తీసుకెళుతున్నట్టు చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేలా అధునాతమైన బోధన పద్ధతులు పాటిస్తున్నామన్నారు. మెరుగైన వసతులు, నైపుణ్యం గల బోధన సిబ్బందితో ప్రెసిడెన్షియల్ స్కూల్ విజయవంతంగా నడుపుతున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా " అయిగిరి నందిని " నృత్య ప్రదర్శన, భారతదేశ సాంస్కృతిక కళల విశిష్టతలను ప్రతిబింబించే "ఇన్క్రెడిబుల్ ఇండియా - ఎ కన్ఫ్లుయెన్స్ ఆఫ్ ఇండియన్ ట్రెడిషన్స్ డ్యాన్సెస్" మరియు "డిస్నీ పరేడ్ " బాల్యదశ అద్భుతాలతో నిండిన ఊహాత్మకత వర్ణనాత్మకమైన ప్రదర్శన, "ఇండియాస్ కాస్మిక్ జర్నీ: ఎ ట్రిప్ టు మార్స్" ప్రదర్శన, గ్లోబల్ ఫుట్ ప్రింట్స్ - మెలోడీస్ ఇన్ మోషన్", "అల్లాదీన్ ది జెనీ", మాయాజాలం మరియు భారతీయ సైనికులకు ఘననివాళి అర్పించే "ది ప్రెసిడెన్షియల్ పాడ్‌కాస్ట్ - ది పహల్గామ్ అటాక్: ది నేషన్ విల్ ఆల్వేస్ రిమెంబర్" ప్రదర్శనలు,"బ్రిడ్జింగ్ బీట్స్ - ఎ ఫ్యూజన్ డ్యాన్స్" ప్రాచీన శాస్త్రీయతలో పాశ్చాత్యను మేళవించి చేసిన నృత్య ప్రదర్శన, "వెబ్ ఆఫ్ ఇల్యూషన్స్ - ది సోషల్ డైలమా మెనాస్"టీ మరియు "ఎవ్రీ చైల్డ్, ఎవ్రీ డ్రీమ్ - ఎడ్యుకేషన్ ఫర్ ఆల్" ప్రదర్శనలు, "డ్రీమ్, డేర్, డూ" స్ఫూర్తిదాయక గీతం,"ఒడిస్సీ 2025 - ఎక్స్‌ప్లోరింగ్ న్యూ హారిజన్స్" తదితర ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన వివిధ క్రీడలలోను మరియు చదువులోను రాణించిన విద్యార్థులకు అతిథులు చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

ఏర్పాట్లు బాగున్నాయి...నిర్వహణ విసుగెత్తించాయి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : సిఐఐ భాగస్వామ్యుల సదస్సు రెండో రోజు అతిథులు ప్రతినిధులు ఆశించిన స్థాయిలో హాజరు కాకపోవడంతో కొంత వెలితి కనిపించింది. అక్కడక్కడ హాల్స్ ఖాళీగానే కనిపించాయి. నెమ్మదిగా 11 గంటల సమయానికి కొద్ది కొద్దిగా ప్రతినిధులు ప్రాంగణానికి చేరుకున్నారు. భోజనం సమయానికి బాగా రద్దీ ఏర్పడింది. సదస్సు నిమిత్తం ఐదు భారీ హాళ్లు ,3 ప్రోటోకాల్ హాల్ లు ఏర్పాటు చేశారు. సీఎం, గవర్నర్, ఉపరాష్ట్రపతి కోసం ప్రత్యేక హాళ్లు ఏర్పాటు కాగా మిగతా హాలులో వివిధ కంపెనీల ప్రతినిధులు ప్రసంగాలు ఒప్పందాలు జరిగాయి . రెండో హాల్ లో వివిధ సంస్థలు తమ వాణిజ్య ప్రకటనలు ప్రచారం చేసుకునేందుకు శిబిరాలు ఏర్పాటు చేశారు., నాలుగో హాల్ లో వివిధ కంపెనీల ప్రకటనలతో ఎల్సీడీలు ఏర్పాటు చేశారు. అమరావతి నిర్మాణాలపై ఏర్పాటు చేసిన మీనియేచర్ అందర్నీ విశేషంగా ఆకట్టుకుంది. ఎమ్మెల్యేలు మంత్రులు సైతం అక్కడికి వచ్చి దాన్ని తిలకించి మీడియాతో సదస్సుకు సంబంధించిన విశేషాలను వెల్లడించారు. మిగతా హాళ్లు లలో ప్రసంగాలు ఒప్పందాలు నిర్వహించారు. రిజిస్ట్రేషన్ కోసం ఏర్పాటు హాల్ 1 లో ప్రతినిధులకు , సరైన సమాధానం చెప్పకుండా వారిని చాలాసేపు నిలబెట్టి విసుగెత్తించారు. ప్రభుత్వం ఇచ్చే కిట్లు చాలా మందికి అందలేదు. వాటికోసం అడిగిన ప్రతినిధులు అందకపోవడంతో నిరాశగా వెనుతిరిగారు. సిబ్బంది మంత్రులు ఎన్నో తారీకు కారుల సేవలో నిమగ్నం కావ్వడంతో కొన్నిచోట్ల గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఖాళీగా ఉన్నప్పటికీ సిబ్బంది, సెక్యూరిటీ లోపల పంపించకపోవడంతో చాలామంది బయట తిరుగుతూ కనిపించారు.

డిన్నర్ హాల్ వద్ద గందరగోళం

భోజనం కోసం ప్రతినిధులు మధ్యాహ్నం 12.30 లంచ్ హాల్ వద్ద వేచి ఉండగా అరగంటపైగా నిలబడ్డాక లోపలికి అనుమతించారు. ఇక్కడ కూడా సరైన సమాచారం లేకపోవడంతో ప్రభుత్వ అధికారులు, ప్రత్యేక ప్రతినిధులు కాసేపు నిరీక్షించి వెను తిరగడం కనిపించింది. గ్రేడ్ 2 అధికారులకు వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో భోజనం ఏర్పాటు ఉందని అక్కడి నుంచి పంపించి వేశారు. భోజనాల హాల్ లోని క్యూ లైన్లో తోపులాట కనిపించింది. కొద్దిసేపటికే కొన్ని కూరలు ,ఆహార పదార్థాలు అందుబాటులో లేకుండా పోయాయి. ఏర్పాట్లు చక్కగా చేసినప్పటికీ నిర్వాహకులు అవగాహనారాహిత్యం వల్ల చాలామంది ఇబ్బంది పడ్డారు.

సిఐఐ సమ్మిట్ సక్సెస్

- 3 రోజుల్లో రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు
- 16,13,188 ఉద్యోగాలు... 613 ఎంఓయూలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం అంటూ కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నానికి సిఐఐ సమ్మిట్ వేదికగా ఒప్పందాలు భారీగానే జరిగాయి. అధికారుల శ్రమ, కోటది రూపాయల నిధులు ఖర్చుతో భారీ సెట్ తో పెట్టుబడుదారులను ఆకర్షించేందుకు ఏర్పాటుచేసిన సమ్మిట్ సక్సెస్ అయ్యింది.విశాఖ సాగర తీరానికి పెట్టుబడుల సునామీ వచ్చింది. సీఐఐ భాగస్వామ్య సదస్సుకు అంచనాలకు మించిన స్థాయిలో పెట్టుబడులపై ఎంఓయూలు కుదిరాయి.వందల సంఖ్యలో ఎంఓయూలు కుదిరాయి, లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి, అదే స్థాయిలో ఉద్యోగాల కల్పనపై కంపెనీల నుంచి హామీలు వచ్చాయి. రెండు రోజుల పాటు జరిగే 30వ భాగస్వామ్య సదస్సులో ఎంఓయూలు కుదుర్చుకోవాలని ప్రభుత్వం భావించింది. మూడు రోజుల పాటు కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు కాగా వీటి ద్వారా 16,31,188 ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశాలు కన్పిస్తున్నాయి. వాస్తవానికి భాగస్వామ్య సదస్సులో భారీగా పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ముందుగానే అంచనా వేసింది. రెండు రోజుల్లో సుమారుగా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని భావిస్తే, పారిశ్రామిక వేత్తలు తగ్గేదెలే అన్నట్టుగా విశాఖ నగరానికి పోటెత్తారు. ఒప్పందాల విలువ రూ. 13 లక్షల కోట్లకు పైగా చేరింది. దీంతో ప్రభుత్వ వర్గాల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది.

విద్యుత్ రంగం - రూ. 5,33,351 కోట్ల పెట్టుబడులు 2,66,722 మందికి ఉద్యోగాలు
పరిశ్రమలు - రూ. 2,80,384 కోట్ల పెట్టుబడులు 5,19,083 మందికి ఉద్యోగాలు
మౌళిక వసతులు - రూ. 2,01,758 కోట్ల పెట్టుబడులు 3,06,649 మందికి ఉద్యోగాలు
ఐటీఈ అండ్ సీ - రూ. 1,59,467 కోట్ల పెట్టుబడులు - 2,96,315 మందికి ఉద్యోగాలు
ఏపీ సీఆర్డీఏ - రూ. 48,711 కోట్ల పెట్టుబడులు 41,625 మందికి ఉద్యోగాలు
టూరిజం - రూ. 21,036 కోట్ల పెట్టుబడులు 1,05,804 మందికి ఉద్యోగాలు
ఫుడ్ ప్రాసెసింగ్ - రూ. 13,008 కోట్ల పెట్టుబడులు - 47,390 మందికి ఉద్యోగాలు
పట్టణాభివృద్ధి - రూ. 4,944 కోట్ల పెట్టుబడులు - 12,150 మందికి ఉద్యోగాలు
టెక్స్ టైల్స్ - రూ. 4,490 కోట్ల పెట్టుబడులు - 8,450 మందికి ఉద్యోగాలు
వైద్యారోగం - 4,208 కోట్ల పెట్టుబడులు 24000 మందికి ఉద్యోగాలు
విద్యా రంగం - రూ. 4,359 కోట్ల పెట్టుబడులు - 3,000 మందికి ఉద్యోగాలు
ఇతర శాఖలు - రూ. 50,000 కోట్ల పెట్టుబడులుకు ఒప్పందాలు చేసుకున్నారు.

అగ్ని బాధితులకు ఎమ్మెల్యే గణబాబు భరోసా

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 59వార్డు శాంతిగిరి కాలనీ కొండపై జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు భరోసా ఇచారు. శనివారం సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే కొండపై రెండు పూరి పాకలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయిన ఘటనపై ఆరా తీశారు. బాధితులను పరామర్శించారు. అధికారులు నివేదిక ద్వారా కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందేలా చూస్తానని ధైర్యం కల్పించారు. అలాగే విద్యుత్ సిబ్బందిని త్వరితగతను రప్పించి విద్యుత్ పునర్ధారణకు చర్యలు చేపట్టారు ఈ కార్యక్రమంలో ములగాడ ఎమ్మార్వో, సిబ్బంది, స్థానిక కార్పొరేటర్ మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అవంతిలో బిజినెస్ కమ్యూనికేషన్ అండ్ సాఫ్ట్ స్కిల్స్ పైన సెమినార్

విశాలాంధ్ర - తగరపువలస : తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో అవంతి విద్యా సంస్థల అధినేత ముత్తంశెట్టి శ్రీనివాస రావు ఆదేశాలతో ఎమ్.బి.ఏ విద్యార్థులకు బిజినెస్ కమ్యూనికేషన్ అండ్ సాఫ్ట్ స్కిల్స్ పైన సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరూ బిజినెస్ కమ్యూనికేషన్ అండ్ సాఫ్ట్ స్కిల్స్ సంబంధిత అంశాల పైన పి.పి.టీ ప్రెజెంటేషన్ ఉత్సంగా ప్రదర్శించారు. అత్యుత్తమ ప్రదర్శనగా స్వాతి, అత్యుత్తమ డిజైనర్ గా రమ్య, బెస్ట్ స్పీకర్ గా రుష్మిత నిలిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.మురళీకృష్ణ, డైరెక్టర్ డా.ఎ. చంద్రశేఖర్, మేనేజ్మెంట్ విభాగాదిపతి డాక్టర్ యు. రాము, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంత పరిధి 40వ వార్డు షిప్‌యార్డు కాలనీలో గాంధీగ్రామ్ శాఖా గ్రంథాలయంలో బి కనకరాజు ఆధ్వర్యంలో శనివారం గ్రంథాల యాధి కారి బి.కనకరాజు ఆధ్వర్యంలో గ్రంధాలయ వార సులు భాగంగా కాలనీలో ఉన్న ఎయిడెడ్ పాఠశాలలు జీవీ నిలయం, షిప్ యార్డు హై స్కూల్ లో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల్లో సుగుణవతి, శ్రీదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వోల్‌ట్రాన్ భాగస్వామ్యంతో టాటా ఈవీ మెగా చార్జింగ్ స్టేషన్లు ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖపట్నం : ప్రముఖ ఫోర్ వీలర్ ఈవీ తయారీదారు అయిన టాటా.ఈవీ, వోల్‌ట్రాన్ సంస్థ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 కొత్త టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లను ప్రారంభించింది. ఈ సందర్భంగా టాటా ప్రయా ణీకుల విద్యుత్ వాహన సంస్థ మరియు టాటా మోటార్స్ ప్రయాణీకుల వాహనాల విభాగం యొక్క చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ బాలజీ రాజన్ మాట్లాడుతూ ఈవీ వినియోగదారులకు అపూర్వమైన సౌకర్యం, విశ్వసనీయత మరియు సవా హామీని అందించేలా రూపొందించబడ్డాయన్నారు. టాటా ఈవీ మెగాచార్జర్‌ల నెట్‌వర్క్ ను దేశవ్యాప్తంగా 70కి పైగా క్రియాశీలక ప్రాంతాలకు పెంచుతుందని, ఈ కార్యక్రమం ద్వారా, టాటా.ఈవీ, ఛార్జింగ్ పాయింట్ నిర్వహణ సంస్థలతో (సిపివోలు) చురుకుగా భాగస్వామ్యం కుదుర్చుకుని, ప్రధాన అంతర్రాష్ట్ర మార్గాలు మరియు పట్టణ జనసమ్మర్థ ప్రాంతాలలో అతివేగ ఛార్జింగ్ దారులను (కారిడార్లను) ఏర్పాటు చేస్తోందన్నారు. కంపెనీ యొక్క దీర్ఘకాలిక లక్ష్యం, 2027 నాటికి 4,00,000 కంటే ఎక్కువ ఛార్జింగ్ పాయింట్‌లను వాటిలో 500 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లు ఉంటాయన్నారు. "వోల్‌ట్రాన్ భాగస్వామ్యంతో, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్ లను శిక్షణ పొందిన ఉద్యోగులతో ఇరవైనాలుగు గంటలూ పనిచేసే మొట్టమొదటి ఈవీ ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ అతివేగ ఛార్జింగ్ కూడళ్లు ప్రధాన నగరాలను అనుసంధానం చేస్తూ, ఈ రాష్ట్రాల్లోని ముఖ్య ప్రాంతాలలో నిరాటంక ఈవీ ప్రయాణాన్ని సాధ్యం చేస్తాయన్నారు. దేశవ్యాప్తంగా 70కి పైగా టాటా.ఈవీ మెగాచార్జర్ లు ఉన్నాయన్నారు. వోల్‌ట్రాన్ ప్రతినిధి రాజా శేఖర్ ఉప్పుటూరి మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ తెలంగాణలోని అన్ని ప్రధాన రహదారుల వెంబడి మా ఉమ్మడి బ్రాండ్‌తో కూడిన టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగాచార్జర్ స్టేషన్ లను ప్రారంభించడానికి టాటా.ఈవీ తో భాగస్వామ్యం అయ్యామని చెప్పారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయవాడ హైవే (ఎన్ హెచ్16) లో శ్రీకాకుళం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, ఎలూరు మరియు విజయవాడ మధ్య ప్రయాణించే ఈవీ యజమానులు టాటా.ఈవీ , వోల్‌ట్రాన్ మెగా చార్జర్, శ్రీకాకుళం, టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగా చార్జర్, గన్నవరం, టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగా చార్జర్, రాజానగరం, టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగా చార్జర్ అనకాపల్లి వద్ద విశ్రాంతి తీసుకొని చార్జింగ్ చేసుకోవచ్చన్నారు. శ్రీకాకుళం విజయవాడ కారిడార్ వెంబడి ప్రతి స్టేషన్‌లో అధిక విశ్వసనీయత గల ఆరు చార్జింగ్ కనెక్టర్లు, పరిశుభ్రమైన శౌచాలయాలు మరియు కేఫేటేరియాలు ఉన్నాయని చెప్పారు.

వెంకటాద్రిపై సామూహిక సత్యన్నారాయణ వ్రతాలు

విశాలాంధ్ర - పెందుర్తి : ఉత్తరాంధ్ర తిరుపతి పెందుర్తి వేంకటాద్రిపై కార్తీక బహుళ ఏకాదశి సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ ప్రదానార్చకులు మహర్తి రామానుజా చార్యులు తెలిపారు. శనివారం స్వామివారికి ఉదయమే మేల్కొలిపి, సుప్రభాత సేవ, తోమాల సేవ చేశారు. అనంతరం సహస్ర నామార్చన, అష్టోత్తరం, దూపసేవ, దీపోస్తవం జరిపించినట్లు చెప్పారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాద వితరణ చేసామ న్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశామని, కొండ దిగువ నుండి స్వామి సన్నిధి వరకు ఉచిత వాహన సదుపాయం కల్పించినట్లు రామానుజాచార్యులు తెలియచేసారు. మేయర్ పీలా శ్రీనివాసరావు పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

చందన సమర్పణకు రూ.2 లక్షలు విరాళం

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారికి చందన సమర్పణకు కోల్ కత్తా కు చెందిన ఓ భక్తుడు రెండు లక్షలు విరాళం ఆలయ అధికారులకు అందజేశారు. వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారికి చందనం ప్రవేష్ దుదాని (కోల్‌క తాకు చెందిన భక్తుడు,) కు ఆలయ మర్యాదల ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం అధికారులు కల్పించారు. విదవ వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అనంతరం ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి కె.తిరుమలేశ్వరావు దాతకు స్వామివారి శేష వస్త్రముతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

రెన్యువబుల్ ఎనర్జీ విడిభాగాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయండి

జెలెస్టా పవర్ సీఈఓ పరాగ్ శర్మతో మంత్రి నారా లోకేష్ భేటీ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జెలెస్టా పవర్ సిఇఓ పరాగ్ శర్మతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పరాగ్ వర్మ మాట్లాడుతూ హర్యానాలోని గురుగావ్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న తమ సంస్థ... వర్టికల్ ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలపర్ గా, ఇండిపెండెంట్ పవర్ ప్రొడ్యూసర్ గా ఉందని చెప్పారు. యుటిలిటీ స్కేల్ పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి , కన్ స్ట్రక్షన్, కమర్షియలైజేషన్ రంగాల్లో తాము సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 579 మిలియన్ పౌండ్ల వార్షికాదాయం కలిగిన తమ సంస్థ 7 రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ సోలార్ ప్యానల్స్, విండ్ టర్బైన్ భాగాలు, బ్యాటరీ స్టోరజి వ్యవస్థల కోసం ఎపిలో రెన్యువబుల్ ఎనర్జీ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తిచేశారు. విడిభాగాల ఎగుమతికి సౌలభ్యంగా ఉండేలా పోర్టు సమీపంలో తయారీ కేంద్రాన్ని ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాల్సిందిగా కోరారు. ఆంధ్రప్రదేశ్ లో 1057 కి.మీ.ల సువిశాల తీర ప్రాంతం, విస్తృతమైన రోడ్డు, రైల్వే కనెక్టివిటీ అందుబాటులో ఉందని, మరో ఏడాదిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని అన్నారు.

గంభీరం ప్రాథమిక పాఠశాల పరిశీలన

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలంలోని గంభీరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను స్కూల్ హెల్త్ అండ్ హైజిన్ ప్రోగ్రామ్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీమతి ఎస్. మాధవి మంగళవారం సందర్శించారు. ఈ సందర్శనలో ఆమె విద్యార్థులతో ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంగా ఉండేందుకు అనుసరించవలసిన అలవాట్లు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన "మా పాఠశాల వైద్య బృందం" చేస్తున్న కార్యకలాపాలను ఆమె సమీక్షించారు. విద్యార్థులు సమన్వయంతో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్య క్రమాలను అభినందిస్తూ వారికి ప్రత్యేకంగా టోపీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యు.వి.వి. ప్రసాద్, ఉపా ధ్యాయులు లలితా దేవి, శివగంగ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అన్న సమారాధన

విశాలాంధ్ర - పెదగంట్యాడ : పెదగంట్యాడ నెల్లిముక్కు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా జరిపారు. అనంతరం 5000 మందికి అన్న సమారాధన ముఖ్య నాయకులు అయిన 75 వార్డు కార్పొంటర్ పులి లక్ష్మీబాయి పులి రమణారెడ్డి చేతుల మీదుగా సమారాధన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు సేవించారు. ఈ కార్యక్రమం వైసిపి నాయకులు గోందేశీ మహేష్ రెడ్డి, గోందేశీ అప్పల రెడ్డి, దొమ్మటి అప్పారావు, బస అప్పల్ రెడ్డి, దూడ సింహాచలం, ముద్దర్తి శ్రీరామ్ మూర్తి, కనితి అప్పలరాజు, ముదుర్తి సాంబ, ఎం అప్పలరాజు, ద్వారపూడి గురునాథ్సాం, ముద్దర్తి అప్పలరాజు, కే మహేష్, పొట్ట కృష్ణ కిషోర్, నమ్మి అప్పారావు,పెంటయ్య,సి హెచ్ సతీష్సరీష్, కే హరి, ఎం మణికంఠ,పి ప్రసాద్, ఎం నరేష్, ఏం చంటి, జి చిన్నారావు, పి ప్రసాద్, సూరిబాబు, జి సురేష్, స్వామి,నక్క పి స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆరో వార్డు టీడీపీ అధ్యక్షుడు గరే గురునాథ్‌కి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర - కొమ్మాది : జీవిఎంసి ఆరో వార్డు టిడిపి అధ్యక్షుడుగా పదవి బాధ్యతలు చేపట్టిన గరే గురునాథ్ ను ఆరో వార్డు యుసిడి విభాగం సిఓ పాపారావు, ఆర్పీలు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆరో వార్డు పీఎం పాలెం సమీపంలో ఉన్న ఆయన కార్యాలయం వద్ద వార్డ్ అధ్యక్షుడు గరే గురునాథ్‌ను సిఓ, ఆర్పీలు మర్యాదపూర్వకంగా దుస్సాలువాతో సన్మానించి పూల మొక్కలను అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గురునాథ్ మాట్లాడుతూ వార్డులో ప్రజలకు ఎటువంటి సమస్యలు ఎదురైనా తన వద్దకు తీసుకొచ్చి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని వారిని కోరారు. తప్పకుండా సమస్యలను పరిష్కార మార్గంగా చూపుతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఆరో వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, కొల్లి బాబ్జి పాల్గొన్నారు.

వార్డుల్లో పార్టీని బలోపేతం చెయ్యండి

విశాలాంధ్ర - పీఎం పాలెం : భీమిలి నియోజకవర్గం జీవీఎంసీ ఆరో వార్డు వైసీపీ అధ్యక్షుడుగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనూష క్యాటరింగ్ అధినేత పోతిన ప్రసాద్ శనివారం నాడు భీమిలి సమన్వయకర్త మజ్జి చిన్న శ్రీను ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టిన పోతిన ప్రసాద్ ని అభినందిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ముందుకు కొనసాగాలని సూచనలు తెలిపారు. అదేవిధంగా వార్డులో ప్రజలకి ఏ విధమైన కష్టం వచ్చినా ఏ సమయంలోనైనా ముందుగా స్పందించి వారికి తోడుగా నిలవాలని కోరారు. వార్డులో అధ్యక్షుడితోపాటు సహచర నాయకులు కూడా నిరంతరం ప్రజా సమస్యలపై గళమెత్తే విధంగా పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పోతిన యల్లాజి పిళ్ళా రమణ బాబు గాదె రోశి రెడ్డి పోతిన సూరిబాబు వార్డు మహిళా అధ్యక్షురాలు కొండపల్లి వరలక్ష్మి, నరసింహారావు మంగ వేణి జామి శివ ఎంఅప్పారావు పోతిన అనిల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

వ్యాపారవేత్తలుగా మహిళలు : మంత్రి గుమ్మడి సంధ్యారాణి

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం : రాష్ట్రంలో లక్ష మంది మహిళలను వ్యాపారవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. విశాఖపట్టణం సీఐఐ సమ్మిట్ లో లింగ సమానత్వ స్పందన సమగ్ర భవిష్యత్ ను నిర్మిస్తున్నాం అనే అంశంపై చర్చా గోష్టిలో మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి శనివారం సాయంత్రం పాల్గొని మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. మహిళాభివృద్ధికి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయంటే అందుకు ముఖ్యమంత్రి పై ఉన్న నమ్మకమేనన్నారు. ఆయన లీడర్ షిప్ లో పనిచేస్తున్నాం కాబట్టే మాకు ఎంతో గౌరవం ఉందన్నారు. లక్ష ఎకరాల్లో కాఫీ పంట పండిస్తున్నారని, కాఫీని ప్యాక్ చేయడం వల్ల మహిళలకు ఆదాయం వస్తుందని, అది మహిళలకు ముఖ్యమంత్రి అందిస్తున్న ఆదాయ మార్గమన్నారు. విశాఖకు గూగుల్ సంస్థ వస్తుందంటే పక్క రాష్ట్రాలు ఎంతో ఇబ్బంది పడ్డాయని అయినా ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ లు ఎంతో పట్టుదలగా వ్యవహరించి రాష్ట్రానికి తీసుకొచ్చారన్నారు. గతంలో రాష్ట్రం పేరు చెపితే పరుగెత్తిన సంస్థలు ఇప్పుడు రాష్ట్రానికి తిరిగి వస్తున్నాయని అందుకు ముఖ్యమంత్రి పాలనే కారణం అని కొనియాడారు. భవిష్యత్ తరాలు బాగుండాలని వారి అభివృద్ధి సంక్షేమానికి ముఖ్యమంత్రి కంకణబద్దులై పనిచేస్తున్నారన్నారు. నేను వెనుకబడిన ప్రాంతానికి చెందిన మహిళగా నేను చెపుతున్నానని మహిళాభివృద్ధికి చెందిన ప్రభుత్వంగా, ఒక మంచి ప్రభుత్వంగా పనిచేస్తున్నామన్నారు. మహిళాభివృద్ధికి ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రభుత్వం మహిళావృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుందని, రాష్ట్రంలో అందరు మహిళలు స్వేచ్ఛగా, సంతోషంగా, సేఫ్టీగా ఉండాలని పనిచేస్తుందన్నారు. మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ మాట్లాడుతూ మేము మహిళల హక్కుల కోసం అంకిత భావంతో పనిచేస్తామన్నారు. మహిళల సమస్యలపట్ల ప్రభుత్వానికి సలహాదారులుగా కూడా ఉంటామన్నారు. ఇన్నొవేషన్ పాలసీలపై మహిళలు అవగాహనతో ముందుకెళ్లాలన్నారు. డిజిటల్ గవర్నెన్స్ ను ఆకళింపు చేసుకుని ముందుకెళ్లాలన్నారు. ఏపీ మహిళా పక్షపాత ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి చెందిన మహిళా శక్తిని తయారు చేస్తున్నామన్నారు. లింగ వివక్ష పోవాలంటే పట్టణాలు, గ్రామాల్లో అనే క్యాంపులు పని మహిళల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. మహిళలకు ఆన్ లైన్ సేఫ్టీ, అక్షరాస్యత పెంచడం, మహిళలపై దాడులను అరికట్టే విధంగా ప్రభుత్వాలు పనితీరు మెరుగ్గా అభిప్రాయపడ్డారు. అప్పుడే మహిళల సాధికారత సాధ్యమౌవడానికి ఈ చర్యలు దోహదపడతాయన్నారు.

గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ అంచనాలకు మించి విజయం

రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధ సారధి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖలో జరుగుతున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ అంచనాలకు మించి విజయం సాధించిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్ధ సారధి పేర్కొన్నారు. సిఐఐ భాగస్వామ్య సదస్సుల్లో భాగంగా రెండవ రోజు మంత్రి మీడియా కేంద్రానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకి చాలా సురక్షితమైన ప్రాంతంగా ఇన్వెస్టర్స్ భావిస్తున్నారని, అందులో భాగంగా గత రెండు రోజుల్లో దాదాపు 11 లక్షల కోట్ల రూపాయలకు పైబడి వివిధ రంగాలలో ఎంఓయూలు జరిగినట్లు తెలిసిందని అన్నారు. ఈ రోజు చాలా మంది భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్స్ రానున్నారని, మొత్తం మీద రాష్ట్రంలో నిర్వహించిన పెట్టుబడిదారుల భాగస్వామ్య సదస్సు బాగా విజయవంతం అయినట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందు చూపు, మంత్రి లోకేష్ నాయకత్వం మీద నమ్మకంతో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. వారందరికీ మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. అందుబాటులో ప్రభుత్వ భూముల వివరాలు కూడా వారికి అందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులతో కొన్ని లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని మంత్రి తెలిపారు. విదేశీ పెట్టుబడిదారులందరూ వైజాగ్, ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకి చాలా సురక్షితమైన ప్రాంతంగా భావిస్తున్నారని, వారందరూ కూడా సానుకూలంగా ఆలోచిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇప్పటికే 8,33,000 కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు ఖరారైనట్లు చెప్పారు. శనివారం రానున్న భారీ పెట్టుబడులతో రాష్ట్రం విరాజిల్లుతాదని స్పష్టం చేశారు. ఆంధ్ర రాష్ట్రం సన్ రైజ్ ఆంధ్రాగా, వైబ్రాంట్ ఆంధ్రాగా వెలుగొందనుందని ఆయన వివరించారు.

రెండో రోజు పెట్టుబడులు సదస్సులకు అధిక సంఖ్యలో హాజరైన విద్యార్థులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖలో జరిగిన సిఐఐ సమ్మిట్‌కు అధిక సంఖ్యలో వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. తొలి రోజు కన్నా రెండో రోజు మరింత అధిక సంఖ్యలో వివిధ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తాత్కాలిక పార్సల్ ఇచ్చి శనివార%శీ% మరింత ఎక్కువ మందిని తీసుకువచ్చి పెట్టుబడుదారుల సదస్సుల ప్రాంగణంలో కూర్చోబెట్టారు. ఏయూ తో పాటు అనేక ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పెట్టుబడిదారుల సదస్సులకు హాజరు కావడంతో నిజమైన పెట్టుబడుదారులు కు తీవ్ర అసౌకర్యం కలిగిందని అనేకమంది తెలియజేశారు. మరోపక్క భోజనాలు వద్ద విద్యార్థుల తాకిడి అధికంగా ఉండడంతో అసలైన పెట్టుబడిదారులకు నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొందని అనేకమంది తెలియజేశారు. అయితే తమ కళాశాలల నిర్వహకులు తమను బలవంతంగా రిజిస్టర్ చేసి ఈ పెట్టుబడిదారుల సదస్సులకు పంపారని సాయంత్రం వరకు ఉండి వెళ్ళిపోతామని కొంతమంది విద్యార్థులు తెలియజేశారు. కేవలం ప్రతినిధుల సంఖ్య తగ్గడం వల్ల తమను ఎక్కడ తెప్పించినట్లు తెలుస్తుందని కొంతమంది తెలియజేశారు. ప్రభుత్వం, అధికారులు ప్రజా ప్రతినిధులు ద్వారా వివిధ ఇంజనీరింగ్ కళాశాలలకు తాఖీదు ఇచ్చి మరి విద్యార్థులను పెట్టుబడిదారుల సదస్సులకు తీసుకు వచ్చినట్లు విస్తృత ప్రచారం సాగింది. విశాఖలో పెట్టుబడుల వరదల వచ్చేసాయని విస్తృత ప్రచారాన్ని నిర్వహించుకునేందుకే పారిశ్రామిక వేత్తల సంఖ్య తగ్గినప్పటికీ వారి స్థానంలో విద్యార్థులను సూటు బూటు వేయించి పెట్టుబడిదాల సదస్సులో కూర్చోబెట్టినట్లు తెలుస్తోంది.

బీపీఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

జోన్ 8 ఏసీపీ రామలింగేశ్వరరెడ్డి

విశాలాంధ్ర - పెందుర్తి : మున్సిపాలిటీలలో బిల్డింగ్ క్రమబద్ధీకరణకు (బిపిఎస్) స్కీమ్ జీవోను ప్రభుత్వం విడుదల చేసిందని, అనుమతి లేకుండా కట్టిన బిల్డింగ్స్, ప్లాన్ కి డివియేషన్ ఉన్న బిల్డింగ్స్ - ఒకేసారి రెగ్యులరైజ్ చేసుకునే అవకాశం కల్పించిందని జీవిఎంసీ జోన్ 8 ఏసీపీ రామలింగేశ్వరరెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని సంభందిత వ్యక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. 1985 నుండి 31-08-2025 మధ్య కట్టిన బిల్డింగ్స్. మున్సిపాలిటీ, కార్పొరేషన్, యుడిఏ, సిఆర్డీఏ, విఎంఆర్డీఏ, ఐఏఎల్ఏ పరిధిలో ఉన్నవారికి అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ భూములు/ ఎండోమెంట్స్ / సాగర్ / నది / వాగు / ట్యాంక్ బెడ్, మాస్టర్ ప్లాన్‌లో రోడ్/ ఓపెన్ స్పేస్ / పార్క్‌కు వినియోగించే భూములు, 31-08-2025 తర్వాత కట్టిన నిర్మాణాలు, భూ వివాదం ఉన్నవాటికి అవకాశం లేదని తెలిపారు. వెబ్సైట్ www.bps.ap.gov.in ద్వారా రిజిస్టర్డ్ సేల్ డీడ్ కాపీ, ఈసీ, మార్కెట్ వాల్యూ సర్టిఫికేట్, ప్లాన్, బిల్డింగ్ ఫోటోలు, స్ట్రక్చర్ స్టెబిలిటీ సర్టిఫికేట్, ఇండెమ్నిటీ బాండ్ తదితర పత్రాలు అప్ లోడ్ చేయాలన్నారు. ప్లాట్ సైజ్ ం డివియేషన్ం ల్యాండ్ విలువ ఆధారంగా చార్జీలు ఉంటాయని, అప్లై సమయంలో రూ.10,000 ముందస్తు చెల్లింపు తప్పనిసరి అని ఏసీపీ తెలిపారు. 31-12-1997 లోపల ఉన్న భవనాలకు 25%, స్లమ్ ప్రాంతాల నిర్మాణాలకు 50% తగ్గింపు ఉటుందని చెప్పారు. నోటిఫికేషన్ వచ్చిన తేదీ నుంచి 120 రోజుల్లోగా ధరఖాస్తుచేసుకోవచ్చునని తెలిపారు. ఇది తుది అవకాశమని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొందని ఆయన వెల్లడించారు.

హౌస్ వైర్ల కోసం గ్రీన్‌ప్రో సర్టిఫికేషన్ పొందిన పాలీక్యాబ్

విశాలాంధ్ర - విశాఖపట్నం : భారతదేశంలోని ప్రముఖ కేబుల్స్ మరియు వైర్ల తయారీదారు అయిన పాలీక్యాబ్, హౌస్-వైర్ల విభాగంలో తమ ప్రధాన ఉత్పత్తి అయిన పాలీక్యాబ్ గ్రీన్ వైర్ ప్లస్ కోసం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ - ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి ప్రతిష్టాత్మక గ్రీన్‌ప్రో సర్టిఫికేషన్‌ను పొందిన దేశంలోనే మొట్టమొదటి కంపెనీగా నిలువటంతో పాటుగా తమ పర్యావరణ పరిరక్షణ మైలురాయిని సాధించింది. ఈ గుర్తింపు సురక్షితమైన, పర్యావరణ అనుకూలమైన, స్థిరమైన మరియు అధిక-పనితీరు గల విద్యుత్ పరిష్కారాలను అందించడంలో పాలీక్యాబ్ యొక్క అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతుంది. గ్రీన్‌ప్రో సర్టిఫికేషన్ ఉత్పత్తి యొక్క పర్యావరణ శ్రేష్ఠతను, దాని జీవితచక్రంలో ముడి పదార్థాల సేకరణ నుండి తయారీ, వినియోగం మరియు పారవేయడం వరకు ధృవీకరిస్తుంది, విద్యుత్ పరిశ్రమలో గ్రీన్ ఆవిష్కరణలను ముందుకు నడిపించడంలో పాలీక్యాబ్ నాయకత్వాన్ని బలోపేతం చేస్తుంది. గ్రీన్‌ప్రో సర్టిఫికేషన్ అనేది జీవితచక్రం అంతటా దాని పర్యావరణ పనితీరు ఆధారంగా ఉత్పత్తులను అంచనా వేసే ప్రతిష్టాత్మక పర్యావరణ-లేబుల్. భద్రత, మన్నిక మరియు పర్యావరణ ప్రభావం తగ్గించటం కోసం కఠినమైన ప్రమాణాలను పాలీక్యాబ్ గ్రీన్ వైర్ ప్లస్ కలిగి ఉంది, ఇది గృహాలు , వాణిజ్య ప్రాజెక్టులకు అనువైనదిగా చేస్తుంది. భారతదేశం యొక్క గ్రీన్ బిల్డింగ్ రంగం 12 శాతం సిఏజిఆర్ వద్ద అభివృద్ధి చెందుతోంది, వివిధ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌ల కింద 10 బిలియన్ చదరపు అడుగులకు పైగా నమోదు చేయబడింది. పర్యావరణపరంగా బాధ్యతాయుతమైన మరియు శక్తి-సమర్థవంతమైన పదార్థాలకు డిమాండ్ పెరుగుతోంది. గ్రీన్‌ప్రో-సర్టిఫైడ్ వైర్లు సురక్షితమైన, ఆరోగ్యకరమైన, పచ్చటి ప్రదేశాలను నిర్మించడంలో కీలక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నాయి.

వైయస్సార్ పార్టీ నుండి జనసేన పార్టీలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర - వన్ టౌన్ : 30 వార్డులో సత్యనారాయణ స్వామి టెంపుల్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ తో సహా పలువురు వైయస్సార్ పార్టీ నుండి జనసేన లో చేరిక కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్టీ నగర కార్యాలయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ సమక్షంలో కోరి పల్లి ఆనంద్ గారి ఆధ్వర్యంలో 30 వ వార్డులో వైసిపి నుండి సుమారు 100 మంది మహిళలు, యువకులు జనసేనపార్టీ లో చేరారు. జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలకు,ఆశయాలకు అనుగుణంగా, వంశీ కృష్ణ శ్రీనివాస్ విశాఖ దక్షిణ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై 30వ వార్డులో సాలిపేట ఏరియాకి చెందిన ఎల్. రాజు, జనార్దన్, వినయ్, అప్పలరాజు, యేసు, నాగరాజు, ఎం వి స్ న్ మూర్తి, పి. కృష్ణ, రాజేష్, కిరణ్, ఈశ్వరరావు, లక్ష్మి, మంగ వేణి, త్రివేణి సహా అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ 30వ వార్డులో జనసేన నాయకత్వం బలంగా ఉందని,నాయకత్వం బలంగా ఉన్న దగ్గరే ఎక్కువ అభివృద్ధి పనులు జరుగుతాయని తద్వారా ప్రజలు ఆకర్షితులవుతున్నారని, జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు కూడా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించమని నాకు ఎప్పుడూ చెబుతూ ఉంటారని ,మీకు ఏ ఒక్క కష్టం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన 30వ వార్డు అధ్యక్షులు యజ్ఞశ్రీ 30 వార్డ్ జనసేన నాయకులు జన, వినయ్, శంకర్ మరియు జనసైనికులు వీరామహిళలు పాల్గొన్నారు.

సి.ఐ.ఐ భాగస్వామ్య సదస్సులో బందోబస్తు నిర్వహించిన పోలీసు సిబ్బందికి సీపీ అభినందనలు

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్ : విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకముగా జరిగిన సి.ఐ.ఐ భాగస్వామ్య సదస్సును అన్ని శాఖల సమన్వయంతో, నగర పోలీసు కమీషనర్ శంఖబ్రత బాగ్చి, పర్యవేక్షణలో పటిష్ట బందొబస్తూ మధ్య ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతముగా భద్రత కల్పించి నగరంలో పరిస్థితులకు అనుగుణంగా , ఎంతో పగడ్బంధీగా భద్రతా ఏర్పాట్లు చేసి, అనునిత్యం డ్రోన్లతో, సీసీటీవీ కెమెరాలతో, బాడీ వార్న్ కెమెరాలతో కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ యెటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా విజయవంతముగా భద్రత కల్పించిన పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి, పోలీసులకు పూర్తిగా సహకరించి సి.ఐ.ఐ భాగస్వామ్య సదస్సును విజయవంతం చేయడంలో భాగమైన నగర ప్రజలకు సీపీ ప్రత్యేక అభినందనలు తెలియపరిచారు.